# మాయని గాయాలు

...తిరుమలశ్రీ




"మీరు నాకు ఎబార్షన్ చేయాలి, డాక్టర్!" సన్నగా కంపిస్తూన్న స్వరంతో అన్న ఆ యువతివంకి పరిశీలనగా చూసింది డాక్టర్ ధరణి.

ఇరవై ఏళ్ళుంటాయి ఆమెకు. తెల్లగా, సన్నగా, పొడవుగా, అందంగా వుంది. వైట్ గ్రీన్ శారీ, మ్యాచింగ్ బ్లౌజ్‌లో చూడముచ్చటగా వుంది. మెళ్ళో సింపుల్‌గా ఓ ముత్యాలహారం. అమాయకత్వం ప్రతిఫలించే వదనంలో నీలినీడలు. ఆందోళనను అణచుకోవడానికి ఆమె చేస్తున్న ప్రయత్నం తెలుస్తూనేవుంది.

ఆమె అవివాహిత అనిపించినా, "చెప్పమ్మా, నీ పేరేమిటి? ఎబార్షన్ ఎందుకు చేయించుకోవాలను కొంటున్నావ్? ఇప్పుడే పిల్లలు కలగడం మీవారికిష్టం లేదా?" అనడిగింది ధరణి.

ఎదుటివారి సానుభూతి కష్టంలో వున్నవారిని ఇట్టే కరగించివేస్తుంది కాబోలు. డాక్టర్ స్వరంలో ఏం మార్దవం వుందోగాని, చేతుల్లో ముఖం కప్పుకుని భోరున ఏడ్చేసింది ఆ పిల్ల తనకు తెలీకుండానే.

నలభై అయిదేళ్ళ ధరణి తన ప్రొఫెషన్‌లో అటువంటి కేసులు చాలానే చూసింది. అమాయకులైన ఆడపిల్లలను వయసుచేసే మోసం... అబ్బాయిలు చేసే వంచన... డిప్రెషన్‌కి గురిచేసి చివరికి ఆపరేషన్ టేబిల్‌మీద పడుకోబెడుతుంది. పరిస్థితుల్లో మార్పుండవచ్చును. పద్ధతులు వేరుకావచ్చును. ఫలితం మాత్రం ఒక్కటే! అనాదిగా, ఆనవాయితీగా ఆడపిల్ల గురవుతున్న ఘోరపరాభవం అదే! ప్రకృతి సయితం ఆమెకు వ్యతిరేకం కావడం శోచనీయం!

కూర్చున్న చోటునుంచి లేచి ఆ అమ్మాయి దగ్గరకు వచ్చింది ధరణి. ఆప్యాయంగా ఆమె తల నిమిరింది. ప్రక్కనే కూర్చుని, "దుఃఖం మనసుకు ఉపశమనం కలిగిస్తుంది కానీ సమస్యకు పరిష్కారాన్ని సూచించలేదు. కంట్రోల్ యువర్‌సెల్ఫ్" అంది శాంతంగా.

క్షణాలలో కంపోజ్ చేసుకుంది ఆ పిల్ల. "నా పేరు నీలిమ, డాక్టర్!" అంది కళ్ళు తుడుచుకుంటూ.

"డాక్టర్ కాదు, ఆంటీ అనమ్మా. నన్ను నీ తల్లే అనుకుని నీ కొచ్చిన కష్టమేమిటో నిస్సంకోచంగా చెప్పు" అంది ధరణి, ఆమె జుట్టు సవరిస్తూ. ఆ పిల్లను చూస్తుంటే ఏదో తెలీని ఆత్మీయత పుట్టుకొచ్చిందామెకు.

ఆ పర్సనల్ టచ్‌కి కరిగిపోయింది నీలిమ. ఆ ఆప్యాయతకు మళ్ళీ కళ్ళలోంచి నీళ్ళు వచ్చాయి. కర్చీఫ్‌తో వొత్తుకుంది.

"పెళ్ళికాకుండానే గర్భవతివయ్యావు కదూ?" అంది ధరణి లీడ్ చేస్తూ.

తలూపిందామె. "ఇందులో నా తప్పులేదు, ఆంటీ! అంతా... ఓ పీడకలలా... జరిగిపోయింది..." ఏం గుర్తుకొచ్చిందో, భయంతో వణికిపోయింది.

ఆమె భయంతో ఉన్నట్టు అర్థంచేసుకున్న ధరణి ఆమె వీపు నిమిరింది.

"నేను డిగ్రీ ఫైనలియర్ చదువుతున్నాను. రెండు నెలల క్రితం ఓ స్నేహితురాలింటికి వెళ్లి వస్తుంటే దారిలో ఓ ఆగంతకుడు బలవంతంగా ఓ పాడుబడ్డ యింట్లోకి నన్ను లాక్కుపోయి నన్ను... నన్ను..." వెక్కి వెక్కి ఏడ్చిందామె. ధరణి చేతిని ఆమె చుట్టూ వేసి పొదివి పట్టుకుంది అనునయంగా.

ఏడ్పు ఆపి మళ్ళీ చెప్పసాగింది నీలిమ. "ఆంటీ! ఆ అనుభవం తలచుకుంటేనే మనసంతా చెదరిపోతోంది. అవమానంతో శరీరం చచ్చిపోతోంది... చచ్చిపోవాలనుకున్నాను. కాని, నన్ను ప్రాణప్రదంగా ప్రేమించే నా తల్లిదండ్రులు గుర్తుకొచ్చి ఆ ఆలోచనను విరమించుకున్నాను. నాకు జరిగిన పరాభవం గూర్చి ఎవరికీ చెప్పలేదు. దాన్ని మరిచిపోవాలని విశ్వ ప్రయత్నం చేశాను. కొన్నాళ్ళు ఇంట్లోంచి బయటకు రాలేదు నేను. కాంత్‌ని కూడా కలుసుకోలేదు..."

"కాంత్ నీ బాయ్‌ఫ్రెండా?" అడిగింది ధరణి.

ఔనన్నట్లు తలూపిందామె. "కాంత్, నేనూ ప్రేమించుకున్నాం. విషయం చెప్పలేక,

దాచిపెట్టి అతన్ని మోసం చేయనూ లేక అతన్ని తప్పించుకు తిరగడం ఆరంభించాను. నన్ను చూడందే వుండలేని కాంత్ నన్ను నిలదీశాడు. ఇక ఆపుకోలేక జరిగిన సంగతి అతనికి చెప్పేశాను. అంతా ఆలకించి అతనేమన్నాడో తెలుసా, ఆంటీ?"

పేలవంగా నవ్వింది ధరణి. "ఎంగిలాకును తాను ముట్టలేనని వుంటాడు. నువ్వులేకుంటే చచ్చిపోతానని డైలాగులు చెబుతూ ప్రేమ, దోమ అంటూ అంతవరకూ నీ వెంటపడి వేధించినవాడు కాస్తా నీకు దూరంగా పారిపోయుంటాడు... ఏ మగాడి చరిత్ర తిరగేసినా కనిపించే రంగు ఇదే కదా!" అంది నిరాసక్తంగా.

"లేదాంటీ! మీరు పొరబడుతున్నారు. నా కాంత్ అలాంటివాడు కాదు." అంది నీలిమ చటుక్కున. "మలినమైన నా శరీరాన్ని నేను తన కప్పగించలేననీ, నన్ను మరిచిపొమ్మనీ అంటే, అతనేమన్నాడో తెలుసా? జరిగిందాంట్లో నీ - తప్పేముంది? ఇందుకు సిగ్గుపడవలసింది, అవమానంతో తలదించుకోవలసింది? నువ్వుకాదు నీలూ! నిన్ను పరాభవించి తన నైతిక పతనాన్ని చాటుకున్న ఆ కామోన్మాది! అటువంటి పిచ్చికుక్కల్ని అదుపులో పెట్టలేని ఈ సోకాల్డ్ నాగరిక సమాజం!! మలినమంటూ అంటితే అది శరీరానికేగాని, నీ మనసుకు కాదుగా!? దీని గురించి అతిగా ఆలోచించి మనసు పాడుచేసుకోకు. ఇప్పటికీ, ఎప్పటికీ నువ్వు నా దానివే! అంటూ నన్ను తన హృదయానికి హత్తుకుని ఓదార్చాడు. నా మనసును సేదదీర్చాడు."

ధరణికి ఆశ్చర్యమూ, ఆనందమూ కూడా కలిగాయి. అత్యాచారానికి గురైన ఆడదాని బాధ్యత అందులో ఎంతవరకు అన్నది ఆలోచించకుండా, తప్పంతా ఆమెదేనన్నట్టు స్త్రీని వెలివేసి ఆమె భవిష్యత్తును నాశనంచేసే ఈ స్వార్థపూరిత సమాజంలో కాంత్‌వంటి ఆధునికి భావాలుగల యువకుడు వుండటం ఎంతో రిఫ్రెషింగ్‌గా అనిపించింది. అత్యాచారం జరిపిన మగాడు ధైర్యంగా తలెత్తుకు తిరుగుతూంటే, అందుకు బలైన ఆడది మాత్రం ఘోరాపరాధం చేసినట్టు నాలుగు గోడలమధ్యా క్రుంగిపోవడమో, ఆత్మాహుతికి పూనుకోవడమో అనాదిగా వస్తూన్న అనాచారం! అందులో ఒక్క పురుషుడే కాదు, సాటి స్త్రీకూడా భాగస్వామిని కావడం మరింత


**Statement of Ownership and other particulars of PRIYADATTA**

form IV (See Rule 8)

1. Place of Publication :
**CHENNAI**

2. Periodicity of Publication :
**WEEKLY**

3. Printer's Name :
**Srinivasan Jagannathan**
Whether Citizen of India : Yes
**Address:** 4, Sudha Royal Flats,
13th Cross Street,
Hindu Colony,
Nanganallur,
**Chennai - 600 061.**

4. Publisher's Name :
**J.V.Seshaiah**
Whether Citizen of India : Yes
Address: 22, Madhava Perumal Koil St., Mylapore,
**Chennai - 600 004.**

5. Dy.Editor's Name:
**Narayana, J.**
Whether Citizen of India : Yes
Address: 24-G-1, Park Dugar Apts.,
Ramapuaram, P.H.Road,
**Chennai - 600 089.**

6. Names and Address of Individuals who own the News Paper and partners or shareholders holding more than one percent of the total Capital.

a) **Andhra Prachurana Pvt.Ltd.,**
103/1 (New),
Luz Church Road,
Mylapore,
**Chennai - 600 004.**

b) **Prakatana Pvt.Ltd.,**
**103/1** (New),
Luz Church Road,
Mylapore,
**Chennai - 600 004.**

I, **J.V.Seshaiah,** hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

(sd) **J.V.SESHAIAH,**
Signature of the Publisher

01-03-2004.


దురదృష్టకరమైన విషయం!...

ఆమధ్య దేశపు రాజధానీ నగరంలో సంభవించిన రేప్‌కేసూ, ఆ సందర్భంగా చెలరేగిన జాతీయ చర్చా గుర్తుకొచ్చాయి ధరణికి... రేపిస్టుకి ట్రయల్ లేకుండానే శిక్ష వేయాలని కొందరూ, మరణశిక్ష విధించాలని మరికొందరూ ఎవరికితోచిన విధంగా వారు సూచించారే తప్ప అసలు సమస్యను గూర్చి కూలంకషంగా ఆలోచించే ప్రయత్నం ఎవరూ చేస్తున్నట్లనిపించదు. కొండవీటి చేంతాడంతటి లీగల్ ప్రొసీజర్సుతో కూడిన న్యాయవ్యవస్థలో 'డెత్ పెనాల్టీ' అంటే అపరాధులు స్కాట్‌ఫ్రీగా తప్పించుకోవడమే ననడంలో సందేహం లేదు. చట్టం తన పని పూర్తి చేసేలోపున నేరస్థుడు సంఘంలో పెద్దమనిషిలా చెలామణి అవుతుంటే ఏ తప్పూ చేయని 'విక్టిమ్' సంఘంచేత వెలివేయబడి, కన్నవారిచేత సహితం కాదనిపించుకుని, భవిష్యత్తును భస్మం చేసుకుని, జీవచ్ఛవంలా బ్రతకడం జరుగుతుంది. నేరస్థుణ్ణి శిక్షించి చంకలు కొట్టుకుంటున్నంతలో విక్టిమ్‌కు న్యాయం జరగదు. ప్రభుత్వపు బాధ్యతా తీరిపోదు. ఆ అత్యాచారం మూలంగా స్త్రీకి ఆపాదింపబడే కళంకాన్ని చెరపడానికి,ర సమాజం యొక్క బూజు పట్టిన సిద్ధాంతాలను చెదరగొట్టడానికీ గట్టిగా కృషి చేయాలి. విక్టిమ్‌కి మనోస్థైర్యాన్ని పెంపొందించి , పునరావాసాన్ని కల్పించాలి. రేప్ అనే చర్య, చేసిన వ్యక్తి యొక్క 'బలహీనత'గా పరిగణింపబడాలే తప్ప, అది అతని 'బలం' గా గుర్తించకూడదు. రేప్ అనేది చేసిన పురుషుడికి డిస్ ఎడ్వాంటేజ్ అవ్వాలే తప్ప, అందుకు గురైన స్త్రీకి కాదు. 'స్టిగ్మా' రేపిస్ట్‌కే గాని, విక్టిమ్‌కి కావాలి తప్ప, విక్టిమ్‌కి కాకూడదు. రేపిస్టుల వివరాలను ఫోటోలతో సహా విశేష ప్రచారానికి గురిచేసి 'అచ్చుపోసి వదిలిన ఆబోతుల చందం చేయాలి. ఇతర హార్డ్‌కోర్ క్రిమినల్స్‌లాగే వారి హిస్టరీ షీట్లు కూడా తయారుచేసి, తరచు వారు పోలీస్ స్టేషన్‌కి వచ్చి రిపోర్ట్ చేయవలసిందిగా నిర్దేశించాలి... అన్నిటినీ మించి రేప్‌ని ఇతర నేరాలలా కాక, ఓ తీవ్ర సాంఘిక దురాచారంగా పరిగణించి దాన్ని రూపుమాపడానికి ప్రజలూ, ప్రభుత్వమూ వుమ్మడిగా ప్రత్యేక పద్ధతులలో ప్రయత్నించాలి. కేవలం చట్టాలు చేసినంతలో సామాజిక దురాచారాలు నిర్మూలం కాజాలవనీ, సమాజపు సహకారం అందుకు ఎంతైనా

అవసరమనీ గుర్తించాలి. పబ్లిక్ ఎక్స్‌పోజర్ని గూర్చిన భయం దుండగులకు డిఫరెంటుగా పనిచేయగలదు. విక్టిమ్‌కీ ఆత్మ విశ్వాసంతో రేపిస్టును ఎదుర్కోగల మనోబలమూ చేకూరుతుంది...




**11.2.2004వ తేదీన మదరాసు తెలుగు అభ్యుదయ సమాజం, జనని సంయుక్తంగా చెన్నై పాత చాకలిపేటలోని నమశ్శివాయ వీధిలో ఘంటసాల 31వ వర్ధంతి నిర్వహించాయి. కార్యక్రమంలో జనని ప్రధాన కార్యదర్శి గుడిమెట్ల చెన్నయ్య మదరాసు తెలుగు అభ్యుదయ సమాజం వ్యవస్థాపక కార్యదర్శి పేరిశెట్ల భాస్కరుడు, చెన్నై సీతారామనగర్ తెలుగు ప్రజా సంక్షేమ సంఘం కార్యదర్శి యర్రభనేని పట్టాభిరామయ్య తదితరులు పాల్గొని అమరగాయకునికి పుష్పాంజలి ఘటించారు.**

గండు తుమ్మెదల్లా రకరకాల ఆలోచనలు బుర్రలో గిర్రున తిరుగుతుంటే గాఢ నిశ్వాస ఒకటి విడిచింది డాక్టర్ ధరణి. కాంత్‌వంటి యువకులు కొందరు చీకట్లో చిరుదివ్వెల్లా ఆశల వెలుగులను విరజిమ్మడం ఆమె మదికి కొంతవూరట కలిగించింది.

"ఆంటీ!" అని నీలిమ పలుకరించడంతో తేరుకుని, "చెప్పమ్మా" అంది ధరణి.

"కాంత్ అందించిన మనోధైర్యంతో, స్వాంతనతో మానసికంగా కోలుకుంటున్నాననుకుంటే ఈ మధ్యే బయటపడింది, నేను గర్భవతినయ్యానన్న భయంకర సత్యం!" అంది నీలిమ. "ఆంటీ! ఆ దుర్మార్గుడి వంశాంకురం నా గర్భంలో పెరగడం నా కిష్టంలేదు. అందుకే ఎబార్షన్ చేయించుకోవాలని నిర్ణయించుకున్నాను. కాంత్ నా దురదృష్టాన్ని మన్నించి నన్ను పెళ్ళాడుతానన్నంతలో ఓ కామోన్మాది బిడ్డకు అతన్ని తండ్రిని చెయ్యలేను. తెలిస్తే ఈ బిడ్డకు తండ్రవడానిక్కూడా సిద్ధపడతాడు కాంత్. అందుకే ఈ విషయం అతనికి చెప్పదలచుకోలేదు నేను".

కొద్ది క్షణాలు వారి మధ్య నిశ్శబ్దం రాజ్యం చేసింది. ఆ పిల్ల మానసిక స్థితిని అర్థం చేసుకోవడానికి, వ్యక్తిత్వాన్ని అంచనా వేయడానికీ ప్రయత్నిస్తోంది ధరణి. ఆమె మీద విపరీతమైన జాలి కలుగుతోంది. డాక్టర్ ఏం చెబుతుందా అని ఎదురుచూస్తోంది నీలిమ.

"నీలిమా!" నిశ్శబ్దాన్ని చీల్చుతూ అంది ధరణి. "నువ్వున్న పరిస్థితిలో ఏ ఆడపిల్లయినా ఇలా ఆలోచించడం సహజమే... అయితే ఇప్పుడు నీకు ఓ కథ చెబుతాను. అది విన్నాక తుది నిర్ణయం తీసుకుందువుగాని..."

కథ అనే సరికి ఆసక్తిగా చూసింది నీలిమ.

* * *

లహరి అందమైన పిల్ల. ఫైనలియర్ ప్రొఫెషనల్ కోర్స్ చదువుతోంది. ఆస్తిపరులైన తల్లిదండ్రులకు ఏకైక సంతానం. ఆమెకు ఓ మేనమామ వుండేవాడు. ఏదో ఉద్యోగం చేసేవాడతను. లహరిని పెళ్లాడాలని వువ్విళ్లూరేవాడు. లహరికి మాత్రం మేనమామను చేసుకోవడం ఇష్టంలేదు. ప్రసాద్ అనే యువకుణ్ని ప్రేమించిందామె. అప్పటికే ఏదో బిజినెస్ చేస్తున్నాడతను. చదువు ముగియగానే తల్లిదండ్రుల అనుమతితో అతన్ని వివాహం చేసుకోవాలనుకుంది..." చెప్పుకుపోయింది డాక్టర్ ధరణి. "ఓసారి అమ్మమ్మ బలవంతం మీద వాళ్ళ ఊరికి వెళ్ళింది లహరి. ఓ రాత్రి ఆ పిల్లకు పాలలో మత్తుమందు కలిపిచ్చి, ఆమెను బలవంతంగా అనుభవించాడు మేనమామ. అందువల్ల ఆమె తప్పనిసరిగా తననే పెళ్ళాడుతుందన్న వుద్దేశ్యంతో ఆ పని చేసినట్టు మేనమామ వొప్పుకున్నాడు. మనవరాలు, ఆమె వెనకనున్న ఆస్తి బయటకు పోకూడదన్న ఆలోచనతో అమ్మమ్మే అలా చేయించిందన్న చేదు నిజం తెలుసుకుని నిర్ఘాంతపోయింది లహరి."

"మై గాడ్" అయినవాళ్ళే మోసంచేస్తే ఇక పైవాళ్ళ సంగతేమిటి!?" అంది నీలిమ నిశ్చేష్టురాలయి.

"స్వార్థం ఎంత పనయినా చేయిస్తుంది, నీలిమా!" అంది ధరణి.

"లహరి మేనమామను పెళ్ళాడిందా?" కుతూహలంగా అడిగింది నీలిమ.

"లేదు. అటువంటి నికృష్టుణ్ణి పెళ్లాడడంకంటే కన్నెగా మిగిలిపోతానంది. అయితే రెండు నెలల తరువాత కాని తెలిసిరాలేదామెకు తన మేనమామ జరిపిన అత్యాచారపు ఫలితమేమిటో! తాను గర్భిణీ అని తెలియగానే అపెసెట్ అయినా, అందుకు కారకుండయిన వాణ్ణి చేసుకోవడానికి వొప్పుకోలేదు. తన ప్రియుడైన ప్రసాద్‌తో విషయమంతా దాచకుండా చెప్పేసి సలహా అడిగింది..." ఆగింది ధరణి.

ఆతృతగా చూసింది నీలిమ.

"అంతవరకూ ఆమె తన ఆరో ప్రాణం అన్న ప్రసాద్ - ముఖం చాటు చేయడం ప్రారంభించాడు. ఓ రోజున నిలదీస్తే ఏమన్నాడో తెలుసా? జాంపండు ఇష్టం కదా అని చిలక్కొట్టుడును తినలేంగదా! ఎంగిలి పళ్ళకు దోసిలిపట్టేంత విశాల హృదయం నాకు లేదు. మీ మావయ్యనే చేసుకో, అని సలహా ఇచ్చాడు."

"ఓ, నో!" నీలిమ కీచుగా అరుస్తూ.

" ఈ సమాజంలో అధిక శాతం మగవాళ్ళు అంతే, నీలిమా! ప్రసాదూ సగటు మగవాడే. నీ ప్రియుడిలాంటి వాళ్ళు ఎక్కడో ఒకటీ, అరా వుంటారంతే" అంది ధరణి. "లహరి బేలకాదు. ఎవరో చేసిన తప్పుకు కడుపులోని ప్రాణిని చంపడానికి ఇష్టపడలేదు. ధైర్యంగా బిడ్డను కని పెంచుతానంది. తాను పెళ్ళే చేసుకోనంది. ఆమె మనోభావాలను గౌరవించి అండగా నిలిచే తల్లిదండ్రులు దొరకడం ఆమె అదృష్టం..."

"అయితే లహరి అసలు పెళ్ళే చేసుకోలేదా, ఆంటీ!" విస్మయంగా అడిగింది నీలిమ.

"లేదమ్మా ధైర్యంగా పిల్లాణ్ణి కంది. ఆగిపోయిన చదువును కొనసాగించి పట్టా పుచ్చుకుంది. మనోస్థయిర్యంతో కొడుకును పెంచి ప్రయోజకుణ్ణి చేసింది." అంది ధరణి.

ఓ క్షణం వారి మధ్య నిశ్శబ్దం ఆవరించుకుంది.

* * *

"లహరి కథ గుండె బరువెక్కిస్తోంది ఆంటీ!" అంది నీలిమ.

"ఇది కథ కాదు నీలిమా, జీవితం!" అంది ధరణి. "కాంత్ వంటి ఉత్తముడు ప్రియుడిగా

100% AYURVEDIC PRODUCT
గ్యాస్‌ట్రబుల్‌తో బాధపడుతున్నారా?
మలబద్ధకము తో
ఇబ్బంది పడుతున్నారా ?
కడుపునొప్పి మొదలగు జీర్ణశక్తికి
సంబంధించిన వ్యాధులకు అనేక
సంవత్సరముల నుండి
ప్రయోగములు చేసి చంద్రికా వారిచే
తయారుచేయబడినటువంటి
అతి ఉత్తమమైన ఆయుర్వేద మందు
క్యాప్‌జైమ్
చూర్ణము




జీర, ఇంగువ, సైందవలవణం, యవాక్షారము,
ఇసఫ్‌గోల్, మారీచము మొదలగు అనేక
రకములైనటువంటి అతి ఉత్తమమైన
ఆయుర్వేద మూలికలతో తయారుచేయబడినది.
ఈ క్యాప్‌జైమ్ చూర్ణమ్ తీసుకొనుట వలన
ఎటువంటి సైడ్‌ఎఫెక్ట్స్ రావు
మార్కెట్ చేయువారు
రామా మెడికల్ డిస్ట్రిబ్యూటర్స్ & కో.
పార్కురోడ్, విజయవాడ -1. ఫోన్: 2424133.

లభించినందుకు నువ్వు బిడ్డను కని సాకుతావో, లేక ఎబార్షన్ చేయించుకుని ఓ అమాయకపు ప్రాణాన్ని గ్రుడ్డులోనే త్రుంచేస్తావో.... బాగా ఆలోచించుకో. తుది నిర్ణయం నీదే!"

మర్నాడు నీలిమ వచ్చి, "నా సమస్యను కాంత్‌తో పంచుకున్నాను, ఆంటీ! ఆ బిడ్డ మనబిడ్డ. ఎబార్షన్ అన్న ప్రసక్తే లేదు అన్నాడు. రేపే వాళ్ళ పెద్దవాళ్ళతో విషయం చెప్పి మా పెళ్ళి గురించి మాట్లాడుతానన్నారు డాడీ కూడాను. థాంక్ యూ సోమచ్!" అనే సరికి, ఆమందానందాన్ని పొందింది డాక్టర్ ధరణి.

"బెస్టాఫ్ లక్! మీ మ్యారేజీకి నన్ను పిలవడం మరచిపోకేం" అంటూ ఆ పిల్ల నుదుటను ముద్దుపెట్టుకుంది.

* * *

"మమ్మీ, షి ఈజ్ నీలిమ..." అంటూ కొడుకు పరిచయం చేస్తుంటే ఆ అమ్మాయి వంకే చూసిందామె. అదే సమయంలో, "నమస్తే ఆంటీ!" అంటూ చేతులు జోడించిన నీలిమ, ఆవిడ వదనంలోకి చూసి తెల్లబోయింది. "ఆంటీ! మీరా...!? అంది.

"నీలిమా!?" అంది డాక్టర్ ధరణి కూడా ఆశ్చర్యంగా.

"మీరు... మీరు..." నీలిమకు మాటలు రాలేదు.

"ఔనమ్మా. నేను శశికాంత్ తల్లిని" అంది ధరణి మందహాసంతో.

"చూసావా, జీవితం ఎంత చిత్రమైనదో! మళ్ళీ మనం ఇలా కలుస్తామనుకోలేదు గదూ! అనుకోనివి జరగడమూ, అనుకున్నవి జరక్కపోవడమేనేమో - జీవితమంటే!"

ధరణి కొడుకు శశికాంత్ విస్తుపోతూ, "నీలిమ నీకు ముందే తెలుసా మమ్మీ?" అన్నాడు.

మందహాసం చేసిందామె.


అంతలో ఎందుకో లేచి బయటకు వెళ్ళిన తండ్రి లోపలికి రావడంతో, "ఆంటీ! ఈయన మా డాడీ... దుర్గాప్రసాద్" అంటూ పరిచయం చేసింది నీలిమ.

"నమస్తే!" అంటూ అతనివైపు చూసిన ధరణి చిన్నగా వులిక్కిపడింది.

"లహరీ! నువ్వా...?!" అన్నాడతను నిర్ఘాంతపోతూ. యాభై ఏళ్ళుంటాయి అతనికి.

ధరణికూడా తెల్లబోతూ, "ప్రసాద్! నువ్వేనా?!" అంది. "నీలిమ నీ కూతురా?!"

జవాబుగా తలదించుకున్నాడు దుర్గాప్రసాద్.



## బి.జె.పి.లో చేరిన సుమన్!

**సు**మన్ బి.జె.పిలో చేరాడు. టి.డి.పితో సఖ్యతగా ఉంటూ వచ్చిన సుమన్ బి.జె.పి. లో చేరడం సర్వత్రా చర్చనీయాంశమైంది. అసెంబ్లీ ఎన్నికలతో పాటు పార్లమెంటు ఎన్నికలూ జరుగుతుండడంతో ప్రచారంలో సుమన్ కీలకపాత్రపోషించబోతున్నట్లు బోగట్టా! ప్రముఖ నటి, నృత్య కళాకారిణి సుధారామచంద్రన్ కూడా బి.జె.పి.లో చేరింది.

"హు, విధివిలాసం కాకపోతే ఇన్నేళ్ళ తరువాత మనం మళ్ళీ ఇలా కలుసుకుంటామనుకోలేదు గదూ?! శుష్కహాసం చేసింది ధరణి.

"ఆంటీ! మా డాడీ మీకు ముందే తెలుసా?" నీలిమ ఆశ్చర్యంగా అడిగింది. "మీ పేరు..."

"యస్, బేబి! నా పూర్తి పేరు ధరణీ లహరి" ఆమె భావం గ్రహించి అంది ధరణి.

అయితే మీరు చెప్పిన కథలోని లహరి... మీరే కదూ?" ఉద్వేగానికి గురయింది ఆ పిల్ల.

చిన్నగా తలూపిందామె.

"మిమ్మల్ని కాదన్న ఆ ప్రసాద్... మా డాడీయేకదూ?" అడుగుతూంటే ఆ పిల్ల అధరాలు సన్నగా కంపించాయి.

జీవంలేని చిరునవ్వే జవాబయిందామెకు.

"నన్ను క్షమించు, లహరీ! ఏదో తెలిసీ తెలియని వయసులో అలా జరిగిపోయింది" ఎపాలజిటిక్‌గా అన్నాడు నీలిమ తండ్రి. "అదంతా మనసులో పెట్టుకుని నా కూతురికి అన్యాయం చెయ్యకు."

"నో!" అంటూ అరిచింది నీలిమ. "పదడాడీ, వెళ్ళిపోదాం" అంటూ గుమ్మంవైపు తిరిగింది. తెల్లబోయి చూసారంతా.

"నీలిమా! ఏమయిందమ్మా!?" అనడిగింది ధరణి, ఆ పిల్ల చేయి పట్టుకుని ఆపుతూ.

'ఒద్దాంటీ! ప్రేమించిన పడతిని వంచించిన ఓ అవకాశవాది కూతురిగా నేను మీ దయకు

## జూలియా రాబర్ట్స్



**అ**సలు పేరు: జూలియా ఫియాన్ రాబర్ట్.

జులియా రాబర్ట్ (స్మిర్నా జార్జియా) యు.ఎస్.ఏ. లో అక్టోబర్ 28, 1962న పుట్టింది. జులియా తండ్రి ఒక సాధారణ సేల్స్‌మెన్ (వాల్టర్ రాబర్ట్స్). ఆమె తల్లి ఒక చర్చి సెక్రటరీ (జెట్టీ మోట్స్). జులియా 4 సం॥ వయస్సులోనే ఆమె తల్లి తండ్రులు విడిపోయారు. తాను తన ప్రియాతిప్రియమైన తండ్రి వద్దే పెరిగింది. ఆమెకి 9 సం॥ వయస్సులో తండ్రి కూడా కేన్సర్‌తో మరణించాడు. ఆమె తల్లితండ్రులిద్దరూ నటనలో అనుభవజ్ఞులు కావడంచేత జూలియాకి తను కూడా నటనలో ఎదగాలని గట్టి పట్టుదల ఏర్పడింది. ఎలాగైతేనేం తన సొంత ఊరైన స్మిర్నాలో, హైస్కూలు చదువు పూర్తిచేసి, అట్లాంటా యూనివర్సిటీలో కొంతవరకు జర్నలిజం చేసింది. తర్వాత న్యూయార్క్‌లో ఉన్న తన అక్కతో చేరి, యాక్టింగ్ కెరీర్ స్టార్ట్ చేసింది. మొదట ఈమెకు అంతగా కలిసిరాలేదు. ఆ తర్వాత తన అన్న (ఎరిక్) "బ్లడ్ రెడ్" సినిమా డైరెక్టరని కలవడంతో తాను 1986 లో మళ్ళీ పునరాగమించిన తన నటనా జీవితం ఎన్నో మలుపులు తిరిగి, ఎన్నో అవార్డులు సాధించింది.

తను నటించిన "మ్యూజిక్ పిజ్జా", "శాటిస్ ఫ్యాక్షన్" 1988లో విడుదలయ్యాయి. తర్వాత ఒక సంవత్సర కాలంలో విడుదలైన "స్టీల్ మజోలియాస్" జూలియాని అమెరికన్‌ల "స్వీట్ హార్ట్"గా గుండెల్లో నిలిచిపోయింది. అమెరికా ప్రసిద్ధ మ్యూజిక్ డైరెక్టర్ అయిన లైలి లవ్విట్‌ని 1993 జూన్ 23న పెండ్లి చేసుకుంది. మార్చి 22, 1995లో భర్తతో విడిపోయింది. కానీ వాళ్ళిద్దరూ ఇప్పటికీ మంచి స్నేహితులే. తన అన్న ఎరిక్ రాబర్ట్ కూడా నటుడే. తన అక్క లిసా రాబర్ట్ జులియా న్యూయార్క్‌లో సొంత డ్యూప్లెక్స్ ఆపార్ట్‌మెంట్ ఏర్పరచుకుంది, జులియా ఎంతో కష్టపడి, ఎన్నో విజయాలు సాధించింది. అవి కొద్దికాలంలోనే ఒక సాధారణ సిగ్గుపడే యువతి స్మిర్నా నుంచి హాలీవుడ్ స్టార్‌డమ్‌లో ప్రెటీ ఉమెన్‌గా నిలిచిపోయింది. ఎన్నో అవార్డులు ఈమెను అందలానికి చేర్చాయి. ఇప్పటికి జూలియా అమెరికన్ల హృదయాల్లో ఓ ప్రత్యేకమైన స్థానాన్ని పొందింది. **-పి. సురేష్**

పాత్రురాలిని కాను. చరిత్ర పునరావృతమవుతుందంటే ఇదే కాబోలు! ఆనాడు ఈయన మీకు వధించిన శిక్షను ఈనాడు తన కూతురుకూడా అనుభవిస్తే తప్ప తెలిసిరాదు" తండ్రివంక అసహ్యంగా చూస్తూ ఆవేశంగా అందామె.

"బేబీ...!" అన్నాడు తండ్రి తెల్లబోతూ.

"ప్రసాద్! ఆరోజు నేనున్న పరిస్థితిలో ఈ రోజు నీ కూతురుంది. తప్పు తనది కాకపోయినా, నిస్సహాయ స్థితిలో తనకు జరిగిన అవమానం భరించలేక నీలిమ ఆత్మహత్య చేసుకోవాలనుకుంది. అదే జరిగుంటే నువ్వు, నీ భార్య ఏమయిపోయివుండేవారు?" శాంతంగా అంది ధరణి.

ఆ మాట వింటుంటే ఆందోళనగా కూతురివంక చూసాడు దుర్గాప్రసాద్. అతని వదనంలో బాధ ద్యోకతమయింది.

"నీ వరకు వస్తేగాని ఆ నరకం ఏమిటో బోధ పడలేదు కదూనీకు? ... ప్రసాద్! ఓ నిజం చెప్పనా? మా మామయ్య నా శరీరం మీద చేసిన దాడి కంటే, నీ తిరస్కారం చేసిన మానసిక గాయమే అమితంగా కృంగదీసింది నన్ను. నన్ను దక్కించుకోవాలన్న తపనతో మా మావయ్య నాపైన అత్యాచారం జరపడం అర్థం చేసుకోగలను. కాని, ప్రాణ ప్రదంగా ప్రేమించిన, నా అనుకున్న వ్యక్తి తిరస్కారానికి గురికావడం వూహకందని విషయం. రేపిస్టు ఉన్మాదం చేసే గాయం కొద్దిరోజుల్లో మాసిపోవచ్చును. కాని, చుట్టూ వున్నవారు చేసే మానసిక గాయాలే మాయని గాయాలై జీవితాంతమూ మిగిలిపోతాయి, వేధిస్తాయి. రేపిస్టు చర్య విక్టిమ్ మనసును పూర్తిగా చంపేస్తుంది..."

"ప్లీజ్, లహరీ! అదంతా మనసులో పెట్టుకోకు. నీలిమ అమాయకురాలు..."

"... ఆడపిల్ల ఎప్పుడూ అమాయకురాలే, ప్రసాద్!" మధ్యలోనే అడ్డు తగులుతూ అందామె. "కన్నవారు, ప్రేమించినవారు లేదా కట్టుకున్నవాడు, సానుభూతితో ఆమె దుస్థితిని అర్థంచేసుకుని చేయూతనిస్తే చేదు అనుభవాన్ని మరిచిపోయి నూతన జీవితాన్ని గడపగలుగుతుందామె. అలాకాని నాడు ఆమె జీవితం కుక్కలు చింపిన విస్తరే అవుతుంది..."

"మీ అబ్బాయికి నీలిమ అంతా చెప్పిందట. పెద్దమనసుతో ఆమెను అంగీకరించడానికి వొప్పుకున్నాడట" అన్నాడు దుర్గాప్రసాద్ అర్థింపుగా.

"ఔను, శశి నా పెంపకంలో పెరిగిన ఉన్నత సంస్కారి. అందుకే నీలిమ జీవితం నిలబడింది. అదే నీలాంటి వాడైతే, ఆమె బ్రతుకు ఏమయ్యేదో ఓ క్షణం ఆలోచించు" అంది ధరణి.

లజ్జతో తలవంచుకున్నాడతను.

"గతాన్ని మనసులో పెట్టుకుని నీ కూతురికి అన్యాయం చెయ్యొద్దన్నావు కదూ? తండ్రి చేసిన తప్పుకు కూతురెలా బాధ్యురాలవుతుంది? నీ మీది కోపంతో నీలిమను శిక్షించేంతటి కుసంస్కారం మాకు లేదు, ప్రసాద్!" అన్న ధరణికి చేతులెత్తి నమస్కరించాడు దుర్గాప్రసాద్, కళ్ళతో కృతజ్ఞతతో కూడిన కన్నీళ్ళు తొణికిసలాడుతుంటే.

"ఆంటీ!" అంటూ వచ్చి కాళ్ళకు నమస్కరించబోయిన నీలిమను అక్కున చేర్చుకుని ఆమె కన్నుల్లోంచి జాలువారుతున్న అశ్రువులను కొనగోట తుడిచింది ధరణి.

*